అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ : డబ్బులు లేవని, అందుకే అంగన్వాడీ కార్మికులకు జీతాలు పెంచలేమని చెప్పడం రాష్ట్ర ప్రభుత్వ దివాళా కోరుతనానికి నిదర్శనమని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు విమర్శించారు. గడిచిన నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా శనివారం భీమిలి జీవీఎంసీ జోనల్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీ సంయుక్తంగా నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆస్తులు ఇవ్వాలని అంగన్వాడీ కార్మికులు

అడగడం లేదని అన్నారు. సమాన పనికి సమాన వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు, ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ గా ఇవ్వాలన్న న్యాయమైన కోర్కెలు తక్షణమే తీర్చాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లు సాధించే వరకు మీరు చేస్తున్న ఆందోళనకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ నిరసనలో సీఐటీయూ నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి, ఏఐటీయూసీ నాయకురాలు అనురాధ అధిక సంఖ్యలో అంగన్వాడీ మహిళలు పాల్గొన్నారు.

జీవీఎంసీ వద్ద : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న డిమాండ్‌తో విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నాలుగో రోజు నిర్వహించిన అంగన్వాడీ కార్మికుల ఆందోళనలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం.డి బేగం తక్షణమే సమస్య పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంలో శనివారం అంగన్వాడీలు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కార్యాలయంలో డీటీ కి వినపత్రం అందజేశారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము , మండల కన్వీనర్ కే సోమనాయుడు మాట్లాడుతూ అంగన్వాడీలు ప్రభుత్వం ముందు ఉంచిన న్యాయమైన సమస్యలు పరిష్కరించక పోగా బలవంతంగా అంగన్వాడి కేంద్రాలను తెరిపించడం అన్యాయమన్నారు . అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని , తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు . ముఖ్యమంత్రి గతంలో పాదయాత్ర చేసినప్పుడు తెలంగాణ కన్న అదనంగా జీతాలు పెంచుతామని చేసిన వాగ్దానం అమలు చేయాలన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేకుంటే పోరాటం మరింత ఉద్రితం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు బి.జయ, నారాయణమ్మ, శశికళ, రత్నం, వరలక్ష్మి, మంగ తదితర అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

వారపు సంత రద్దు

విశాలాంధ్ర - చింతపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 21న అల్లూరి జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో పర్యటనను పురస్కరించుకొని ఈనెల 20న బుధవారం చింతపల్లిలో వారపు సంతను రద్దు చేస్తున్నట్లు స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఈనెల 21న ముఖ్యమంత్రి రాక ఖరారు కావడంతో ముందు (20న) రోజు జరగవలసిన వారపు సంత రద్దు నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఉన్నత స్థాయి అధికారులతో పాటు, పోలీసులు భద్రత ఏర్పాట్లలో తలమునకలై ఉండడం వలన ప్రజలు, వ్యాపారస్తులు వారపు సంతకు వచ్చి ఎటువంటి ఇబ్బందులకు గురికాకూడదు అనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని ములకనవల్లి గ్రామ పంచాయితీ ములకన పల్లి గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వాళ్ళ రంగారెడ్డి, సర్పంచ్ సవలం మారయ్యా, ఎంపీపీ కారం లక్ష్మీ, సొసైటి చైర్మన్ మురళీ , ఎ ఒ.రఘు ప్రసాద్సమక్షంలో శనివారం ప్రారంభించడం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి బురక కన్నా రావు, నియోజక వర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, పంచాయితీ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఏరు దాటక తెప్ప తగిలేసిన చందంగా జగన్ తీరు!

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్

విశాలాంధ్ర - పెందుర్తి : ఏరు దాటాక తెప్ప తగలేసిన చందంగా వైసిపి ప్రభుత్వం తీరు ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్ విమర్శించారు. సమస్యలు పరిష్కారం కోసం పెందుర్తిలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు సిపిఐ తరఫున ఆయన సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలకు సిపిఐ మద్దతుగా నిలుస్తుందని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా వేతనం ఇస్తానని అంగనవాడీలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని మరిచిపోయారని ఎద్దేవా చేశారు. అంగన్వాడీలు కనీస వేతనం, గ్రాట్యుటీ, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి కనీస కోరికలు కోరుతున్నారని వాటిని ప్రభుత్వం తప్పకుండా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. రోజంతా పనిచేస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం చెల్లించకపోవడం దారుణమని మండిపడ్డారు. నెలరోజులు ముందుగానే నోటీస్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే అంగన్వాడీలు ఐకమత్యంగా పనిచేసి వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అంగన్వాడీలు సమస్యలు పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే మరోవైపు ప్రభుత్వం సచివాలయం సిబ్బందిచే కేంద్రాలను తెరిపించడం ప్రజాస్వామ్యం మనుగడకు ముప్పు అని ఆయన విమర్శించారు.

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో అవగాహన పెంచుకోవాలి

జిల్లా ఉప విద్యాశాఖాధికారిఅప్పారావు

విశాలాంధ్ర - యస్. రాయవరం : శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అనకాపల్లి జిల్లా ఎలమంచిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి పి.అప్పారావు అన్నారు. శనివారం ఎస్ రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు చిన్ననాటి నుండి తన ఆలోచన శక్తిని పెంపొందించేందుకు ఇటువంటి ప్రదర్శనలు వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు చేసిన సైన్స్ నమూనాలు పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎ.ఎస్. ఎన్.ఎ.మూర్తి, ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ, జి.శ్రీనివాసరావు, డి రమేష్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో యాజమాన్యాలు విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత నివ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు మేరకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి సునీత అధ్యక్షత వివిధ యాజమాన్యాల పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులకు "జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టాల్సిన వివిధ భద్రతా ప్రమాణాలు, సైబర్ సెక్యూరిటీ అంశాలు" పై జిల్లా స్థాయి ఒక రోజు వర్క్ షాప్ ను శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతా ప్రమాణాలు పాటించేందుకు ఉపాధ్యాయులు, స్కూల్ యాజమాన్యాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. త్రాగే మంచి నీరు మొదలుకొని మరుగు దొడ్లు, పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులపై అందే ప్రతి ఫిర్యాదును స్వీకరించి సమయస్ఫూర్తితో వారిలో అభద్రతాభావం నెల కొల్పకుండా చూడాల్సిన గురుతర బాధ్యతలపై ఉదాహరణలతో వివరించారు. అలాగే విద్యార్థులు ప్రయాణించే స్కూల్ బస్ డ్రైవర్లు, కండక్టర్లు, ద్రుసిస్తున్నట్టు ఫిర్యాదు లొస్తే వాటిని స్వీకరించేందుకు ప్రత్యేక ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రతినిధి నిహారిక తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల పెన్ డౌన్

విశాలాంధ్ర - కే.కోటపాడు : సమగ్ర శిక్ష రాష్ట్ర ఉద్యోగ సంఘం పిలుపు మేరకు స్థానిక సమగ్ర శిక్ష ఉద్యోగులు శనివారం నుండి మండల రిసోర్స్ కార్యాలయం ఆవరణలో పెన్ డౌన్ నిర్వహించారు. సంఘం నాయ కులు జి.శ్రీనివాసరావు ఎస్ సింహాచలం బి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న పది విభాగాల ఉద్యోగులందరూ డిసెంబర్ 16 నుండి 20వ తేదీ వరకు పెన్డౌన్ కార్యక్రమములో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎం భవానీ దేవి, సత్య దేవి, సతీష్, శివాని, అబ్దుల్ ఖాదర్, సత్యారావు, నాగేశ్వరరావు, రమణ, ప్రకాష్ దేవి పాల్గొన్నారు.

ఫార్మా యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పరవాడ : పరవాడ పెద్ద చెరువులో చేపల మృతికి కారణమైన ఫార్మా కంపెనీ యాజ మాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ చెరువు ఆయకట్టుదారుల సంఘం ప్రతినిధులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబుకి వినతిపత్రం అందజేసారు. పార్మా యాజమాన్యాలు రసాయనిక వ్యర్థ జలాలను నిర్లక్ష్యంగా బయటకు వదిలేస్తున్నారని, ఆ రసాయన వ్యర్థాలు చెరువులో కలిసిన కారణంగా పెద్దఎత్తున చేపలు మృత్యువాత పడ్డాయని వివరించారు. చేపల మృతికి కారణమైన ఫార్మా కంపెనీలపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం ప్రతినిధులు రెడ్డి శ్రీను, పైల రామచంద్రరావు, చుక్క గోపి, సిరిపురపు నాయుడు తదితరులు ఉన్నారు.

విద్యుత్ వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర - అనంతగిరి : భవిష్యత్ తరాలకు విద్యుత్తు సక్రమంగా అందాలంటే విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు అవసరమని విద్యుత్ శాఖ ప్రచారం నిర్వహిస్తుంది. శనివారం నాడు మండల కేంద్రమైన అనంతగిరిలో సంస్కృత కార్యక్రమం అయిన బుర్రకథ ద్వారా వినియోగదారులకు ఈ మెలకువలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల లైన్ ఇన్స్పెక్టర్ రవి మాట్లాడుతూ విద్యుత్తు శాఖ ఎస్.ఈ మహేంద్ర నాథ్ ఆదేశాల మేరకు విద్యుత్ వినియోగంపై ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉపయోగిస్తే భవిష్యత్ తరాలకు బాగుంటుందని తెలిపారు. వినియోగదారులకు కరపత్రాలు ద్వారా కూడా తెలియపరుస్తున్నామని తెలిపారు. ఇప్పుడు ప్రతి ఒక్క వస్తువు విద్యుత్తుపై ఆధారపడి ఉంటుందని అది ఉపయోగించే మెలకువలు ప్రతి ఒక్కరూ తెలుసుకునే బాధ్యత ఉందని తెలిపారు. అప్పుడే విద్యుత్ వినియోగం తక్కువలో అవుతుందని అప్పుడు భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కళాజాత ద్వారా చైతన్యం పరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి జెఈఈ రాజేష్ ఎల్ఎంలు సురేషు భగవాన్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

టెక్నో క్రాఫ్ట్స్ అసోసియేషన్ కోశాధికారిగా రాజబాబు

విశాలాంధ్ర - పాయకరావుపేట : టెక్నో క్రాఫ్ట్స్ అసోసియేషన్ కోశాధికారిగా మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన ప్రముఖ పారి శ్రామికవేత్త దేవవరపు రాజబాబు ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ టెక్నో క్రాఫ్ట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో దేవవరపు రాజాబాబు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భగా ప్రముఖ పారిశరామిక వేత్తలు నూతన అధ్యక్షులు జే.విశ్వేశ్వరరావు, కార్యదర్శి ప్రతాప్ కుమార్, వాసుదేవరావుతో పాటు ప్రముఖ పారిశరామికవేత్తలు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

త్రాగునీటి సమస్య పరిష్కరించడంలో వైకాపా విఫలం

విశాలాంధ్ర - చింతపల్లి : త్రాగునీటి సమస్య పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎర్రబొమ్మల ఎంపిటిసి సభ్యుడు సెగ్గే సతి బాబు అన్నారు. మండలంలోని ఎర్రబొమ్మల పంచాయతీ ఎర్రబంధ, కొండవంచల గ్రామాలలో నీటి సమస్య పై శనివారం ఆయన మాట్లాడుతూ ఎర్రబంద గ్రామంలో నీటి సమస్య కోసం మోటారు మరమ్మత్తుకు గురి అయిందని, దీంతో గ్రామస్తులు నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్య పై స్థానిక. సర్పంచ్ గానీ, పంచాయతీ కార్యదర్శి కానీ, అదే క్రమంలో ఎంపీపీ, గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈలకు తెలియ జేసినా ఏ ఒక్కరూ పటించుకో లేదని ఆయన ఆరోపించారు. గత్యంతరం లేని గిరిజనులు ఊట నీరు తెచ్చుకుని త్రాగడం వలన అనారోగ్యాల (జ్వరం, దగ్గు, జలుబు) బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజులలో ఈ సమస్య పరిస్కరించక పోతే ఎర్రబంద, కొండవంచల గ్రామస్తులతో ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

అంగన్వాడీల సమస్య తక్షణం పరిష్కరించాలి



విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో అంగన్వాడీ నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వంగలపూడి అనిత నిలిచారు. ఈ సందర్భంగా అనిత మాట్లా డుతూ. అంగన్వాడీలకు గ్రాట్యూటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లో చంద్రబాబు సీఎం అయ్యిన తరువాత టీడీపీ అధికారంలో కి వచ్చాక అంగన్వాడీల సమస్యలు టీడీపీ పార్టీ దృష్టికి తీసుకెళ్తామని, సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో 4 మండలాల టిడిపి శ్రేణులు నాయకులు, కార్యకర్తలు పాల్గోని, సంఘీభావం తెలిపారు.

ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామానాయుడు

విశాలాంధ్ర - గొలుగొండ : ఎన్నికల ముందు పాదయాత్రలో అంగన్వాడి కార్యకర్తలకు ఇచ్చిన హామీలను ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వెంటనే నెరవేర్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి నాగిరెడ్డి రామనాయుడు డిమాండ్ చేశారు గొలంగొండ మండలం కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్షకు సీపీఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు ఈ సందర్భంగా రామ్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలకు వారి డిమాండ్ల మేరకు హామీలు ఇచ్చి చెయ్యి దులుపుకునే విధంగా ఈ రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంగన్వాడి కార్యకర్తలకు వారి డిమాండ్లను నెరవేర్చే వరకు ఈ దీక్ష సమ్మె ఆపకుండా ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు ఉద్యమాలు పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

ఆశ, అంగన్వాడి కార్మికుల పోరాటానికి స్టీల్ ప్లాంట్ అఖిలపక్ష కార్మిక సంఘాల మద్దతు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : గత ఐదు రోజులుగా పోరాటం చేస్తున్న ఆశ అంగన్వాడి కార్మికుల పోరాట విజయవంతం అవ్వాలని స్టీల్ ప్లాంట్ అక్రమంగా కార్మిక సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. స్టీల్ ప్లాంట్లో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటీయు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ వారి న్యాయమైన కోర్కెలను రాష్ట్రప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఇక వేతనాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పాదయాత్రలు ఇచ్చిన హామీ ప్రకారంగా వారి న్యాయమైనటు వంటి జీతాలు పెంచమని పోరాటం చేస్తే రాష్ట్రప్రభుత్వం పట్టించకపోవడం బాధాకరమైన విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పంతానికి పోకుండా ఆశ అంగన్వాడి యొక్క న్యాయమైన కోరికలను పరిష్కరించి ఊరక అభిమానిని చరగొనరని రాష్ట్ర ప్రభుత్వానికి సూచి ంచారు. ఈ సమావేశంలో పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ నిరుకొండ రామచంద్రరావు, చిత్రాల సన్యాసిరావు విల్లా మోహన్ కుమార్, కారు రమణ, బొడ్డు పైడిరాజు, వై మస్తానప్ప, శ్రీనివాస్ నాయుడు , విభాగాల నాయకులు పాల్గొన్నారు,

91వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 91 వ వార్డు 471 సచివాలయం పరిధిలో గల బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీలో లో గడపగడవకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఏపి.ఎమ్.ఎస్.ఎంఈ.డిసి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి 400 మంది లబ్ధిదారులకు జగనన్న బ్రోచర్స్ ను అందజేసి వివిధ సమస్యలపై వినతులను ప్రజల నుంచి స్వీకరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అందిస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడిందని అన్నారు. మీరు ఓట్లు వేసి గెలిపించిన వ్యక్తి ఇంటిలో పడుకుంటే ఓట్లు వేయని నేను మీ సమస్యలు తెలుసుకోవడానికి మీ గడవకు వచ్చానని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 91వ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు జి అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, దానియేలు, కడితిరాజు, భాస్కర్ రావు, చుక్క పైడిరాజు రెడ్డి, చెంగల హరినాథ్, ఊటపల్లి గోవిందు, తాతారావు, కడితే భాగ్యలక్ష్మి, నీళ్ల ఈశ్వరరావు, బల్లంకి ప్రేమ్ కుమార్, రమణ, కిషోర్, జీవి రమణ, చిరంజీవి, ఎంశ్రీను, అభిరామ్, బాబురావు, సురేష్, మనోహర్, బాలు, కొండబాబు, సీతారాం, భారతీ, రాజి, ఏ.ఇ. వెంకటలక్ష్మి సానిటరీ సూపర్వైజర్ కెవి రమణ సానిటరీ ఇన్స్పెక్టర్ సన్యాసిరావు, సిఓ ఝాన్సీ, ఆర్పీలు, సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన జిల్లా కార్యవర్గంలో మజ్జి శ్రీనుకు చోటు

విశాలాంధ్ర - ఆనందపురం : జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ తాజాగా ప్రకటించిన విశాఖ జిల్లా కార్యదర్శిగా జాబితాలో మజ్జి శ్రీనుకు అవకాశం లభించింది. ఆనందపురం మండలం నుండి ఒకరికి మాత్రమే జిల్లా కార్యవర్గంలో స్థానం రావడం విశేషం. తర్లువాడ పంచాయతీకి చెందిన మజ్జి శ్రీను, మాజీ సైనిక ఉద్యోగి, ఆర్మీ నుండి పదవి విరమణ చేసిన అనంతరం కొద్ది కాలానికి జనసేన అధినేత ఆశయాలు ప్రజలకు చేస్తున్న సేవ పార్టీపై నమ్మకంతో అన్ని విధాలుగా చూసి పార్టీలో చేరారు. చేరిన అతి తక్కువ కాలంలోనే పార్టీ నుంచి అందరు అదరిభిమానాలు అందుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేసి, తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని పార్టీలో ముద్రను వేసుకున్నారు, తనకు ఈ అవకాశం కల్పించిన జనసేన అధినేతకు ముందుగా కృతజ్ఞతలు తెలిపి, జిల్లా కార్యవర్గంలో కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు, భీమిలి ఇన్చార్జ్ సందీప్, అలాగే మండల నాయకులకు, తర్లువాడ పంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

సింహాద్రినాధుని దర్శించుకున్న ఎన్నికల కమిషనర్

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని అరవింద్ ఆనంద్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా, లవ్ కుష్ యాదవ్, అండర్ సెక్రటరీ, ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా మాజీ మంత్రి , భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదతరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి నరసింహరాజు, పర్యవేక్షణాధికారి వెంకట రమణ స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు వేద పండితులతో వేద మంత్రాల నడుమ బేడ ప్రదక్షణ చేయించారు. పిదప వీరు కప్పస్తంభం ఆలింగనం చేసుకుని, స్వామి వారికి తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి ప్రసాదాలను ఏ.ఈ.ఓ అందజేసారు. వీరి వెంట వీరితో వి.ఎం.ఆర్.డి.ఏ ఎస్టేట్ అధికారి లక్ష్మణ్ రెడ్డి చినగదిలి ఎం.ఆర్.ఓ పద్మనాభం ఎమ్మార్వో స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

ఉపాధి పనుల్లో బయటపడిన అక్రమాలు

విశాలాంధ్ర - జి.మాడుగుల అల్లూరి జిల్లా) : అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలో ఉపాధిహామీ పనుల్లో పలు అక్రమాలు బయట పడ్డాయి. జి.మాడుగుల మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఉపాధిహామీ, పంచాయతీ రాజ్, ఐటీడీఏ, ఎస్ఎంఐ, ఆండబ్ల్యూఏస్ ఆధ్వర్యంలో చేపట్టిన 1075 పనులకు, రూ. 16 కోట్ల 29 లక్షల్లో జరిగిన అభివృద్ధి పనులకు, ఆడిట్ బృందం తనిఖీలు చేపట్టారు. శనివారం ప్రజావేదిక జి.మాడుగుల ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో నాటిన మొక్కలకు వాటరింగ్ చేయ కుండా, ఎంబుక్‌లు రికార్డు చేయకుండా నిధులు డ్రా చేశారు. సుమారుగా రూ. 10 లక్షలు వరకు పేమెంట్లు జరిగినట్లు గుర్తించారు. కోరాపల్లి పంచాయతీలో ఉపాధిహామీ పనులకు సంబంధించి పని ప్రదేశంలో నామ ఫలకాలు వేయకుండానే సంబంధిత కాంట్రాక్టర్కు రూ.2 లక్షల 43 వేలు పేమెంట్ చేసినట్లు తనిఖీలో వెల్లడైంది. కాంట్రాక్టర్ ద్వారా రికవరి చేయించి, నామఫలకాలు ఏర్పాటు చేయాలని అధికారులను పీడీ ఆదేశించారు. మండలంలో పలు గ్రామాల్లో మృతి చెందిన పించనుదారులు పింఛన్లను కొనసాగించి పలు నెలలు స్వాహా చేసినట్లు తనిఖీల్లో వెల్లడైంది. స్వాహా చేసిన పింఛన్లను వెంటనే రికవరి చేయాలని, ఏపీడీ, ఎంపీడీవో చొరవ తీసుకోవాలని పీడీ తెలిపారు. విజిలెన్స్ డీవివో నిర్మలదేవి, ఏపీడీ గిరిబాబు, ఎంపీడీవో లోహిత్ జయ సాగర్, జడ్పీటీసీ సభ్యురాలు ఎం.వెంకటలక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, గాజువాక

I.P. 10/2022

మధ్య

ఈదులపాక తమ్మునాయుడు, తండ్రి మూలయ్య వయస్సు : 35 సం॥ షాపు నెం.27, దుర్గవానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం
నేటివ్ ఆఫ్ : డో.నె.1-11A, కలపాలక, పరవాడ మండలం, విశాఖపట్నం-531021 ..పిటిషనర్

మరియు

ఎర్రా నరసింగరావు మరియు 17 ఇతరులు ..రెస్పాండెంట్స్

రెస్పాండెంట్ 2 నుండి 7 మరియు 18కు నోటీసులు

రెస్పాండెంట్ 2 : కొయ్య వెంకటరావు, తండ్రి అప్పారావు, వయస్సు 42 సం॥, పెదగంట్యాడ, అగనంపూడి, విశాఖపట్నం - 530046.
రెస్పాండెంట్ 3 : పైల సుధాకర్‌నాయుడు, తండ్రి అప్పలనాయుడు, వయస్సు : 36 సం॥, Q.No: 204సి, సెక్టార్-9, ఉక్కునగరం, విశాఖపట్నం - 530032.
రెస్పాండెంట్ 4 : పైల ముఖేష్, తండ్రి అప్పలనాయుడు, వయస్సు : 30 సం॥, Q.No. 403ఇ, సెక్టార్-10, ఉక్కునగరం, విశాఖపట్నం - 530032.
రెస్పాండెంట్ 5 : పిట్టా అప్పలరెడ్డి, తండ్రి అప్పారావు, వయస్సు : 56 సం॥ పిట్టవానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044.
రెస్పాండెంట్ 6 : పొన్నాడ అప్పలరాజు, తండ్రి అప్పలనర్సయ్య, వయస్సు : 59 సం॥, డో.నెం. 18-8-5, పెదనడుపూరు, విశాఖపట్నం-530044.
రెస్పాండెంట్ 7 : కె.గంగరాజు అలియాస్ చంటి, తండ్రి చంద్రశేఖర్, వయస్సు:42 సం॥, ధర్మానాయుడుపేట, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044.
రెస్పాండెంట్ 18 : కొప్పల గననాయకులరెడ్డి, తండ్రి లేటు లక్ష్మణరెడ్డి, వయస్సు : 46 సం॥, డో.నెం. 12-60-41, సీతారామనగర్, బీసీ రోడ్డు, గాజువాక, విశాఖపట్నం-530026.

పైన తెలిపిన పిటిషనర్ మీపై ఐ.పి. (దివాలా పిటిషన్) పై కోర్టులో వేసియున్నారు. మీకు నోటీసులు పంపించినప్పటికీ మీరు తీసుకోనందున కోర్టువారు మేము వేసిన పిటిషన్ అంగీకరించి మీకు తేది. 22-12-2023న ఉదయం 10.30 గం॥లకు కోర్టులో మీ హాజరు నిమిత్తం వాయిదా వేసియున్నారు. కావున సదరు తేది. 22-12-2023 ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గాని, లేక మీచే సరైన బోగట్టా ఇవ్వబడిన వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు కావలెనని ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము. అలా కాని యెడల పై వ్యాజ్యం మీ పరోక్షంలో తీర్మానం జరుపబడునని తెలియ జేయడమైనది. కానియెడల పై వ్యాజ్యం పరోక్షంలో తీర్మానం జరుపబడునని తెలియజేయడం అయినది.

కోర్టు వారి ఆర్డరు ప్రకారం

డి.వి. రామారావు, అడ్వకేట్
డో.నెం. 25-1-23/3,
గోపాలరెడ్డినగర్, గాంధీనగర్
గాజువాక, విశాఖపట్నం-44.
ఫోన్ : 9849595933

డాక్టర్ సుమితా శంకర్‌కు అరుదైన గౌరవం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ప్రఖ్యాత ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సుమితా శంకర్, విశాఖపట్నం నగర సీపీ రవి శంకర్ భార్య, అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా 83వ జాతీయ సదస్సు లో అతిథి వక్తగా విశిష్ట పాత్ర పోషించారు. భారతీయ సర్జన్లు ఒకరి అనుభవాలను మరొకరు పంచుకుంటూ వారి శస్త్రచికిత్స నైపుణ్యాలను పెంపొందించుకోవడం కోసం 1938లో అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా స్థాపించబడి, ప్రతీ ఏటా ప్రతిష్టాత్మకముగా సదస్సు నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ నెల 13 నుండి 16 వరకూ విశాఖపట్నం లో నిర్వహిస్తున్న 83వ జాతీయ సదస్సు నందు ఐదు వేల మందికి పైగా ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులు పాల్గొన్నారు. డా.సుమిత ఎలిఫెంటియాసిస్ (ఫైలేరియాసిస్) పై ఒక అద్భుతమైన కేస్ సిరీస్‌ను అందించారు, ఇది భారీ ఏనుగు కాళ్ల లాంటి కాళ్లు ఉన్న రోగులకు వెలుగు నిస్తుందని, ముఖ్యంగా, వ్యక్తిగత భాగాలలో క్యాన్సర్ కోసం ద్వైపాక్షిక ఇంగువినల్ బ్లాక్ డిసెక్షన్ చేయించుకున్న వ్యక్తులు, స్క్రోటల్ లింఫోడెమా యొక్క సమస్యలను సరళీకృతం చేసిన సందర్భాలలో అంతర్దృష్టులుగా ఉన్న ఆమె సదరు విషయాలను పంచుకున్నారు. ఈ విధానాలను ఆరోగ్యశ్రీలో చేర్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆమె ఇటీవల ముగిసిన 83వ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు లో గౌరవ కార్యనిర్వాహక కమిటీ సభ్యురాలిగా కూడా నియమించబడ్డారని ఒక ప్రకటనలో తెలిపారు.

కార్మికుల జీతాలు చెల్లించకుంటే సమ్మె చేస్తాం : జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో వివిద పంచాయితీలో పారిశుద్ధ్య పనిచేస్తున్న గ్రీన్ అంబా సిడర్, కాంట్రాక్టు కార్మికులకు 2 నుంచి 8 నెలలు వరుకు బకాయిపడ్డ జీతాలు పెండింగులో ఉన్నాయి తక్షణమే చెల్లించకుంటే సమ్మె చేస్తాం అని ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ ,స్వచ్ఛ భారత్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన, లక్ష్మణ డిమాండ్ చేశారు. శనివారం నియోజక వర్గంలో వివిధ పంచాయితీ కార్మికులతో సమా వేశాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లాడుతూ గ్రామాలను పరి శుభ్రంగా ఉంచుతూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రజారోగ్యం పరిరక్షణకు పాటుపడుతున్న కార్మికులుకు ప్రభుత్వాలు మారినవారి జీవన స్థితి మారడం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలో వున్న ప్రభుత్వం, ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి స్వచ్ఛ భారత్ మిషన్ లోని కార్మికులకు వేతనాలు 6000/- నుండి 10,000/ లకు పెంచుతున్నట్లు జీవో 680 విడుదల చేసిన అమలుకు నోచుకో లేదన్నారు. కార్మికులు రాజకీయ వేదింపులు ఆపాలి. సామాజిక భద్రతా చట్టంలో భాగంగా కార్మికులం దిరికి పిఎఫ్. ఇ.యస్.ఐ. సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయ కులు వాయి బోయిన. శేఖర్ పంచాయితీ కార్మికులు చేవ్వేటి. నేస్తాలు, నాయుడు, కొండ బాబు, అర్జున, మాణిక్యం, రామ చంద్ర రావు, లక్ష్మణ రావు,రామ మోహన్ రావు, రామారావు, రమణ పాల్గొన్నారు.

క్రెబ్స్ క్లోజ్....? : నిలిపివేత ఆదేశాలు జారీ చేసిన అధికారులు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి (కశింకోట) : కాలుష్య పరిశ్రమపై అధికారులు కఠిన నిర్ణయం తీసుకున్నారు.. పల్లె ప్రజలను, అధికారులను మభ్యపెట్టి గడచిన కొద్ది సంవత్సరాలుగా పల్లెలపై విషకాలుష్యంతో దాడి చేసి ప్రజల అనారోగ్యానికి కారణమైన క్రెబ్స్ పరిశ్రమ నిలిపివేత నోటీసులను అధికారులు జారీ చేసినట్లు తెలుస్తుంది. జిల్లాలోని కశింకోట మండలం తేగాడలో గల క్రెబ్స్ ఇషా రాజ్యంగా వ్యర్థాలను శారదానదిలోకి, సమీప వంట పోలాల్లోకి విడుదల చేస్తూ అవి కాలుష్యమై, నాశనమైపోవడానికి, పరిశ్రమ నుంచి వచ్చే విష కాలుష్యం వలన సమీపంలో ఉన్న నాలుగు గ్రామాల ప్రజల ఆరోగ్యం అనారోగ్యానికి దారి తీయ్యడానికి ప్రధాన కారణమని ఆరోపణలు ఉన్నాయి.క్రెబ్స్ పరిశ్రమను ఆనుకొని ఉన్న తేగాడ, గంటవానిపాలెం, కొత్తపల్లి బుచ్చియ్యపేట, పేరంటాలపాలెం గ్రామస్తులు పరిశ్రమకు వ్యతిరేకంగా అనేక మార్లు ఉద్యమాలు చేశారు. అయితే అవేవి పట్టించుకొని పరిశ్రమ యాజమాన్యం, అధికార్లు, అప్పటి రాజకీయ నాయకులు తూతూ మంత్ర చర్యలతో పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదు. అధికారుల నిర్లక్ష్యం, పరిశ్రమ యాజమాన్య బరితెగింపు దోరణితో గ్రామాలను విష కాలుష్యం కమ్మేసింది. విష కాలుష్యం బారిన పడి గ్రామస్తులు ఆరోగ్యాలు పాడైపోయాయి. ఈ బాధను భరించలేని నాలుగు గ్రామాల ప్రజలు నెల రోజులు క్రితం పరిశ్రమ ఎదుటు ఆందోళనకు,దర్నాకు దిగారు. పరిశ్రమను వెంటనే మూసివేయించి, తమ ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా స్పందనలో కలెక్టర్‌కు సైతం పిర్యాదు చేశారు. దీంతో అధికారులు అక్కడకు చేరుకొని శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అంతే కాకుండా అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యవేక్షణ టిమ్‌ను కూడ ఏర్పాటు చేశారు. పరిశ్రమ నుంచి సేకరించిని శాంపిల్స్‌లో అధిక స్థాయిలో కాలుష్యం వెదజల్లుతుందని, దీన్ని వలన గ్రామస్తుల ఆరోగ్యాలు, భూగర్భ జలాలు కలుషితమై ఆ ప్రాంతం ప్రమాదంలో పడే అవకాశం ఉందని రిపోర్టు రావడంతో రాష్ట్ర స్థాయి అధికారులు సదరు రిపోర్టును పరిశీలించి క్రెబ్స్ నిలవివేతకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 19లోగా క్రెబ్స్‌ను మూసివేయాలని ఆ నోటీసులో అధికార్లు పేర్కోనట్లు తెలుస్తోంది. గ్రామస్తుల ఆందోళనలు, ఉద్యమాలు ఫలించి కాలుష్య పరిశ్రమ క్లోజ్ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అంగన్వాడీల సమ్మెకు యానిమేటర్ల సంఘీభావం.

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్మికులు చేపడుతున్న సమ్మె ఐదవ రోజుకు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక మండలంలోని యానిమేటర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి బాలకృష్ణ శనివారం ఆందోళనలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. గత ఎన్నికల ముందు అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఇచ్చిన హామీలను అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే కొండమ్మ, కే సత్యవతి, జి పవిత్ర మండలంలోని అంగన్వాడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆసుపత్రికి బెడ్స్ వితరణ

విశాలాంధ్ర - కే కోటపాడు : ఈ మండలం చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్ పేషెంట్ వార్డు రోగుల కొరకు విశాఖ స్టీల్ ప్లాంట్ బ్రాంచ్ కి చెందిన 'కెన్ ఫిన్ 'హెూమ్ లిమిటెడ్ సంస్థ నాలుగు మంచాలను ఉచితంగా అందించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు తమ సంస్థ తరఫున 40 బెడ్స్ అందించినట్లు సంస్థ ఏజీఎం కే శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ మేనేజర్ పివి రాజశేఖర్, సంస్థ సీనియర్ మేనేజర్ చిరంజీవి, జిల్లా వైద్యాధికారులు డాక్టర్ కిషోర్ కుమార్ డాక్టర్ లూసీ, చౌడు వాడ పిహెచ్సి వైద్యాధికారి వివి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని ఎస్. నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వల్లెల మణికంఠ స్వామి ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన పలు నమూనాలు అందరిని ఆకట్టుకున్నాయి. హెచ్‌ఎంలు షేక్. రామ్ రహీం, కె. సూర్యనారాయణ జడ్జిలుగా వ్యవహరించారు.

ఓటరు జాబితా రూపొందించాలి

విశాలాంధ్ర - అనంతగిరి : పిఎస్ నెంబర్ 269 ఓటర్ జాబితాలో చనిపోయిన వారి పేర్లు గుర్తించి తొలగించుట కొరకు సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్, పంచాయతీలో వివిధ పార్టీల వారితో పంచాయతీ సచివాలయం ఆవరణలో తహసీల్దార్ శ్రీమతి జి.రాంబాయి గారి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి 63 మంది చనిపోయిన వారి పేర్లు గుర్తించి తొలగించుట కొరకు గ్రామసభ ఆమోదం చేయడమైనది. ఈ కార్యక్రమం లో అనంతగిరి డిప్యూటీ తహసీల్దార్ వి.మాణిక్యం ఎం.ఆర్.ఐ శంకర్రావు పంచాయతీ కార్యదర్శి కె.అర్జున్ బిఎల్ఓ జన్మదిన దీపిక సచివాలయం సిబ్బంది మరియు సర్పంచ్ బద్నాని సన్నమ్మ, మాజీ ఎంపీటీసీ రామయ్య మాజీ సర్పంచ్ కోటపర్తి పొట్టమ్మ వార్డ్ సభ్యులు, మరియు వివిధ గ్రామాల పెద్దలు పాల్గొన్నరు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి వితరణ

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండలంలోని సీతం పేట గ్రామంలో నిన్న ఉదయం 9:30 గంటలకు కరెంటు షార్ట్ సర్క్యూట్ వలన ముత్యాల చిన్న వెంకటేశ్వర్లు ఇల్లు పూర్తిగా కాలిపోయి ఆస్తి నష్ట పోవటం జరిగిన విషయం విధితమే శనివారం మండల తెలుగు దేశం పార్టీ మండల కమిటీ నాయకులు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాని పరామర్శించి ఆ కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, దుపట్లు, లుంగి పంచలు, టవల్స్, సిరలు సహాయం చేయటం జరిగింది.ఆ కుటుంబానికి అధైర్యపడవద్దని మీకుటుంబానికి తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆ పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, కార్యదర్శి బురక కన్నారావు, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, ట్రెజరీ పెందుర్తి సుదర్శన్ రావు, మహిళా అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి, నియోజక వర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి అచ్చి రాజ్, సీనియర్ నాయకులు పాయం రామారావు, బూత్ కన్వీనర్లు రేవు సింహాచలం, ఆకోజు రంగాచారి, సోడే వెంకమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర - దేవీపట్నం : దేవీపట్నం స్టేషన్ ఎస్సై కె వి.నాగార్జున శనివారం మండలంలోని గోకవరం పోతవరం గ్రామాల మధ్య రాకపోకలు సాగించే వాహనాలు శనివారం సిబ్బందితో తనిఖీ చేశారు .పరిమితికి నుంచి ప్రయానీకులను ఎక్కుంచుకోవద్దని కోరి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఆటో డ్రైవర్లకు సూచించారు. అదే విధంగా సోమవారం నుంచి జరిగే శ్రీ వల్లీ సుబ్రహ్మస్వర స్వామి షష్ఠి మహోత్సవాలపై ఘజుల్లా బాద్ ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై ఉత్సవాలు నిర్వహణ తీసుకోవాల్సిన జాగర్తలపై ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు .పోతవరం గ్రామంలో గ్రామస్తులతో సమావేశమై సమాజంలో జరుగుతున్నా ఆన్లైన్ మోసాలపై మహిళలో అవగాహనా కల్పించారు .ఆయన పోలీస్ సిబ్బంది ఉన్నారు.

జనసేన రూరల్ జిల్లా కార్యదర్శిగా బుగిడి రామగోవిందరావు

విశాలాంధ్ర - పరవాడ : ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శిగా పరవాడ మండలం ఈ బోనంగి గ్రామానికి చెందిన బుగిడి రామ గోవిందరావు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామకానికి సంబంధించి పత్రికా ప్రకటనను విడుదల చేసారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ పార్టీ అప్పజెప్పిన బాధ్యతను తప్పకుండా పాటిస్తానన్నారు. రానునన్న ఎన్నికల్లో అందరినీ కలుపుకుని జనసేన పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి, ఈ పదవి రావడానికి కృషి చేసిన ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబుకి, పార్టీ నాయకుడు మోటురు సన్యాసినాయుడుకు గోవిందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు వినియోగదారుల సంఘాల సమావేశం

విశాలాంధ్ర - పరవాడ : అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంధాలయంలో ఈ నెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా వినియోగదారుల సంఘాల ప్రతినిధుల సదస్సును నిర్వహించనున్నట్లు కన్స్యూమర్ రైట్స్ సేఫ్‌గార్డింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం ప్రచార అంశం,'ఈ కామర్స్, డిజిటల్ వర్తకంలో వినియోగదారు రక్షణ'పై అవగాహన కల్పిస్తామని తెలిపారు. వస్తువులు కొనుగోలుకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హాల్‌మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత, తూనికల్లో తేడాలు, కొలతల్లో మోసాలు, ఆన్‌లైన్ కన్స్యూమర్స్, వినియోగదారుల రక్షణ చట్టం లక్ష్యాలు, ప్రయోజనాలు తదితర అంశాలపై చర్చ ఉంటుందన్నారు.వినియోగదారుల సంఘాల ప్రతినిధులంతా హాజరు కావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9247166511, 7981301819 నెంబర్లను సంప్రదించాలని రెడ్డి సత్యనారాయణ తెలిపారు.

ఎస్.ఎస్.ఏ ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర - యస్. రాయవరం : సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. విద్యా శాఖ లో పనిచేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు సంఘం పిలుపు మేరకు పెన్ డౌన్ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించాలని రెగ్యులర్ ఉద్యోగులు గా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ డిఇఓ పి.అప్పారావు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి. నాగేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రూ. 25 లక్షలు విలువైన పశుమాంసం పట్టివేత

విశాలాంధ్ర - పాయకరావుపేట : ఎటువంటి అనుమతులు లేకుండా వ్యాన్‌లో బరం పురం నుంచి హైదరాబాద్ తరలిస్తున్న పశు మాంసాన్ని పోలీసులు పట్టు కున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు జాతీయ రహదారిపై వాహనాన్ని తనిఖీ నిర్వహించగా పశు మాంసం ఉన్నట్లు గుర్తించారు. వ్యాన్ లో సుమారు రూ. 25 లక్షలు విలువైన 13 టన్నుల పశు మాంసం ఉన్నట్లుగా గుర్తించారు. ఈ మేరకు పట్టుకున్న మాంసాన్ని గొయ్యి తీసి కప్పెట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జోగారావు తెలిపారు.

నోవేల్ పేటెంట్ సర్వీసెస్ ఉద్యోగులు రక్తదానం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం గంభీరం ఇండస్ట్రీ సెక్టర్లో నోవేల్ పేటెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మేనేజింగ్ డైరెక్టర్ హిమబిందు మురళి పట్టాభి, పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు రక్తదానం వలన మరొకరికి ప్రాణదానం కలుగు తుందన్నారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం మంచిదన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా 40 మంది పైగా రక్తదానం చేయగా రోటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ ఉదయ్ తేజ, టీం లీడర్స్ ఎస్ వి ఏ ఎన్ రాజు, నిడిగట్టు శంకర్, ఎస్ చరణ్, జి స్వామి, శంఘర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి కాంస్య విగ్రహం ప్రతిష్ట

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి అల్లూరి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8 లక్షల వ్యయంతో తయారు చేసిన అల్లూరి కాంస్య విగ్రహాన్ని అదేపాఠశాలలో చదిన పూర్వ విద్యార్థులు ప్రతిష్టించారు, పాఠశాల స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ విగ్రహ ప్రతిష్ట చేపట్టినట్టు నిర్వహణ కమిటీ సభ్యుడైన మిర్తిపాటి భాస్కర్ తెలిపారు. కార్యక్రమం అనంతరం అల్లూరి విగ్రహం ముందు ఫొటోలు దిగేందుకు పోటీ పడ్డారు.

రాష్ట్ర స్థాయి అండర్ 19 హాకీ పోటీలో బాలురు విభాగంలో కడప విజయం, బాలికల విభాగంలో విశాఖ విజయం

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో యస్‌జిఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 హాకీ పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఈ మేరకు రాష్ట్రంలో 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీశం రామకృష్ణ బహుమతులు అందజేశారు. బాలురు విభాగంలో చిత్తూరు వర్సెస్ నెల్లూరు తలపడగ 3-2 తో చిత్తూరు తృతీయ స్థానం సాధించారు ఫైనల్ మ్యాచ్ లో విశాఖపట్నం వర్సెస్ వైస్సార్ కడప తలపడగ కడప 3-0 తో విజయం సాధించినది. బాలికల విభాగంలో ప్రకాశం వర్సెస్ ఈస్ట్ గోదావరి తలపడగా ఈస్ట్ గోదావరి ఫెనాల్టీ సూట్ అవుట్‌లో 3-2 తో తృతీయ స్థానం సాధించారు. ఫైనల్ మ్యాచ్ విశాఖపట్నం వర్సెస్ చిత్తూరు తలపడగ 2-0 తో విశాఖపట్నం విజయం సాధించినది. ఈ కార్యక్రమం లో జెడ్పి టిసి గోసల కాసులమ్మ. మండల ఉపాధ్యక్షులు వీసం నానాజీ. సర్పంచ్ నేతల జయరత్నకుమారి బియేస్ ఫౌండర్ సూరిబాబు. సెక్రటరీ కొల్నాటి తాతాజీ. కోచ్ రాంబాబు. రామ చంద్రరావు. కే.నానాజీ.కోసూరు శ్రీనివాసరావు. జిల్లా సెక్రటరీ రాంబాబు. గొడుగుల బంగ్గారాజు. కొండబాబు. ఉప సర్పంచ్ వీసం రాజు స్టేట్ హాకీ అబ్జవర్ సుదీర్.ఎల్లేటి సత్తిబాబు.ప్రణవ్. నూకరాజు శర్మ పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలి : కేంద్రమంత్రిని కోరిన రేబాక మధుబాబు

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని తాళ్లపాలెంలో వికసిత్ భారత సంకల్ప యాత్రలో పీఎం జెన్ సురక్ష కార్యక్రమానికి కేంద్రమంత్రి సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ ఏ నారాయణ స్వామి విచ్చేసిన సందర్భంగా అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు కలిసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్ రద్దు చేయాలని దాని పూర్తి అధికారాలు ఎంక్వైరీ ఆఫీసర్ డీఎస్పీకి ఇవ్వాలని ఎస్సీ ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు పరిచేటట్టు చర్యలు తీసుకోవాలని కేంద్ర నిధులతో 500 మంది జనాభా దాటిన దళితవాడలను ప్రత్యేక దళిత పంచాయతీలుగా గుర్తించి పూర్తిస్థాయిలో నిధులు సమకూర్చాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎలక్షన్ హామీలకు కాకుండా నిబంధనలు మేరకు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి విద్యా వ్యవస్థలో ప్రభుత్వం పూర్తిగా ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని బ్యాంకర్ల నుండి హామీలేని రుణాలు సబ్సిడీతో మూడు కోట్ల వరకు ఇవ్వాలని అటువంటిప్పుడు వెనుకబడిన ఎస్సీ ఎస్టీలు వ్యాపారాల వైపు అభివృద్ధి చెందుతారని దానికి కేంద్రం చొరవ చూపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఎస్సీ ఎస్టీ హాస్టల్లోనూ మెరుగుపరచాలి అలాగే మెసే చార్జీలు కూడా పెంచాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పొందే అవకాశాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఏర్పడిన జిల్లాలలో ప్రతి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనంతో పాటు విగ్రహం కూడా విధిగా ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆరుగుళ్ళ కొండబాబు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ కలప రవాణా ...
చోద్యం చూస్తున్న అటవీశాఖాధికారులు



విశాలాంధ్ర - దేవీపట్నం : తూర్పు ఏజన్సీ రంప చోడవరం డివిజన్ లో అక్రమ కలప రవాణా గత రెండు నెలలుగా యథేచ్ఛగా సాగుతుంది. దేవీపట్నం మండలంలోని గోకవరం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోకొచ్చే దండంగి పోతవరం పోశమ్మగండి చిన్నారిగండి అటవీ ప్రాంతం నుంచి మారుజాతి కలపను అక్రమార్కులు యథేచ్ఛగా తరలించేస్తుంటే నిఘా తో అటవీ సంపదను కాపాడాల్సిన అటవీ శాఖ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి విలువైన అటవీ సంపదను మైదాన తరలించేస్తున్నారు. ఏటా పుగాకు బేరన్ సీజన్ కోసం భారీ ఎత్తున కలప రవాణా ను వ్యాపారులు అటవీశాఖ అధికారుల అండదండలతో తరలించేయటం పరిపాటి .ఏటా డిసెంబర్ నుంచి మార్చి నెలాఖారు వరకు కోట్లాది రూపాయల అటవీ సంపద మైదాన ప్రాంతాలకు వ్యాపారులు తరలించేస్తారు అంటే అతిశయోక్తి కాదు .సీజనల్ గా సీతానగరం కోరుకొండ గోకవరం వంటి ప్రాంతాలకు ఈ కలప అక్రమ రవాణా విరివిగా సాగుతుంది .ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారటమే కాదు .అటవీశాఖ లో కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు కాసుల పంట గా ఉంటుందనే గుసగుసల్లు ఎక్కువగా వినిపిస్తాయి .సీజనల్ గా ఈ సీజన్ కోసం అటవీశాఖ అధికారులు ఎదురు చూస్తారు అనటం అతిశయోక్తి కాదు .పోలవరం ముంపుతో ఖాళీ అయినా గ్రామాలలో ఈ అక్రమ కలప రవాణా నిత్యకృత్యముగా సాగుతుంది. ఇప్పటికైనా సంభందిత అధికారులు అక్రమ కలప రవాణా ను నిరోధించాలని పలువురు కోరుతున్నారు.

రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : జీవీఎంసీ 87 వార్డులో 20 లక్షల రూపాయలతో వ్యయం తో గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా తిరుమల నగర్ సచివాలయం పరిధిలో ఎన్టీఆర్ కాలనీ బ్రిడ్జి వద్ద 10 లక్షల రూపాయలతో బ్రిడ్జి ఎక్స్టెన్షన్ పాతవడ్లపూడి అంబేద్కర్ పార్క్ వద్ద 9,98 లక్ష రూపాయలతో సీసీ డ్రెన్ నిర్మాణం అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిగాయి ప్రజల వద్ద పలు సమస్యలపై వినతి పత్రాలు తీసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంను మోడల్ సిటీగా తయారు చేయడం తన లక్షము అని అలాగే 87 వార్డులో త్వరలోనే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరుగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గాజువాక వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఉరుకూటి చందు, వార్డ్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కోమటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బొడ్డ గోవిందా, జిల్లా కార్యదర్శి ప్రగడవేణుబాబు, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, బీసీ సెల్ కార్యదర్శి జిల్లా మరియు సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, సిహెచ్ వి.రమణ, ఎన్నేటి రమణ, బోండా గోవిందరాజులు, ప్రగడ శ్రీనివాస్, ఎస్ పాపారావు, ఆదారి శ్రీను, కోమటి రమాదేవి, ఈశ్వరరావు, కరణం లక్ష్మి, ప్రగడ శంకర్రావు, కె.వి నారాయణ, దాక వరకృష్ణ, హరీష్ వర్మ, దరికి రవి,అధిక సంఖ్యలో మహిళలు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

చింతూరు అయ్యప్ప భక్తులచే అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర - చింతూరు : శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం నందు ఈరోజు అయ్యప్ప మాల ధారణ చేసినటు వంటి భక్తులచే మహా అన్నసమారాధన కార్యక్రమం. చింతూరులోని అయ్యప్ప మాలధారణ చేసినటు వంటి భక్తులు 41 రోజుల దీక్ష ముగించు కొని శబరిమలకు బయలుదేరి వెళ్లే కార్యక్రమంలో భాగంగా ఈరోజు శనివారం అయ్యప్ప మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు అయ్యప్ప భక్తులు.. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి సుమారు రెండు వేల మంది భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగిందని శ్రీ లక్ష్మి గణపతి ఆలయ పంతులు భాస్కర్ గురుస్వామి తెలిపారు. ఈ అన్నదానం కార్యక్రమం శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో మాలధారణ చేసినటువంటి అయ్యప్ప భక్తులచే నిర్వహించడం జరిగిందని గురుస్వాములు తెలిపారు.

కోట్ల విలువైన ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ పరిధిలో ఏనుగుపాలెం గ్రామంలో ఏనుగుపాలెం కొండ నీ అనుకొని ఉన్న స్థలంలో సర్వేనెంబర్ 317లో కొంత మంది అక్రమార్కులు రాత్రికి రాత్రి కొండని చదును చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఆ గ్రామంలో ఎకరం భూమి విలువ కోట్లలో ఉంటుంది భూ ఆక్రమణలు ఎక్కువయ్యాయి ప్రభుత్వ అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ కూడా అధికారులు మాటలు లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తూ ఉన్నారు. కొంతమంది అక్రమార్కులు స్థానిక నాయకుల సహకారంతో ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులు రావడం హెచ్చరించడం అక్ర మార్కులు ఆగకుండా నిర్మాణాలను చేపట్టటం ఇక్కడ షరా మామూలే అయిపోయింది అని పలు అనుమానాలకు తావిస్తుందని స్థానిక గ్రామస్తులు అంటున్నారు. చాలామంది ఇల్లు లేని నిరుపేదలకు ఇటువంటి స్థలంలో ఇల్లు ఇచ్చి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కూడా ఈ అక్రమాలను అరికట్టలేనీ పరిస్థితి ఎంతో విలువైన ఈ ప్రభుత్వ భూమి ని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో చొరవ తీసుకొని ఈ అక్రమ కట్టడాలను ఆపుతారని స్థానికులు కోరుతున్నారు. అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించడం నిర్మాణాలు చేపట్టటం తిరిగి వాటిని అమ్మకం చేయడం ఇక్కడ జరుగుతుందని స్థానికులు అంటున్నారు. ఎన్నిసార్లు వార్తా పత్రికల్లో వచ్చిన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన స్పందన అంతంత మాత్రమే ఉండటం వల్ల అక్రమార్కులు కు అడ్డుకట్ట వేసిన వారు లేరని అందువల్లే వారు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

సమస్యల మధ్య మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - రావికమతం : రావికమతం మండల సర్వసభ్య సమావేశం పలు సమస్యల నడుమ కొనసాగింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైలరాజు అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరు కావలసి ఉన్నప్పటికీ ఆ దిశగా పూర్తిస్థాయిలో రాకపోవడం పట్ల కొత్తకోట ఎంపిటిసి పూడి దేవా, గుడ్డిప సర్పంచ్ గణేష్ ,గంపవాని పాలెం సర్పంచ్ రామకృష్ణ పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా సమస్యలు పరిష్కారం సభలకు వెళ్లిన ఉపయోగమేమిటని మరి కొంతమంది ప్రజాప్రతినిధులు కూడా పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం విశేషం. ఇటీవల కురిసిన మీ చాంగు తుఫానుకు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించే దిశగా మండల వ్యవసాయ శాఖ అధికారిని డి.రూప, కమిటీ సభ్యులు చర్యలు చేపట్టకపోవడం వలన సభలో సభ్యులందరూ గందరగోళానికి గురయ్యారు. అలాగే పంచాయతీ వారీగా నష్టపోయిన వరి పంట రైతులను నేటికీ గుర్తించక పోవడం చాలా దూరంగా ఉందన్నారు. గ్రామ స్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, ఆర్‌బికె ఇంచార్జ్‌తో కూడిన కమిటీ వేయడం జరిగిందని వారు ఇప్పటికే తుపాను ముగిసిన మొదటి రోజు నుంచే క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని గుర్తించి వాటిని ప్రభుత్వానికి నివేదించవలసి ఉన్నప్పటికీ ఆ దిశగా నోచుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందని కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి, గుడ్డి ప సర్పంచ్ గణేషు, గంపవానిపాలెం సర్పంచ్ రామకృష్ణ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పొన్నవోలు పంచాయతీలో విద్యుత్ వైర్లు చేతులకి అందే పరిస్థితిలో ఉన్నాయని విద్యుత్ శాఖ ఏఈ నందనకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ దాన్ని పట్టించుకోక పోవడం లేదని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే పాఠశాల విద్యా కమిటీల పదవీకాలం పూర్తయినప్పటికీ వచ్చే ఎడాది జూలై వరకు వారి పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నబాబు, ఎమ్మార్వో ఎస్‌ఏ మహేశ్వరరావు, వైస్ ఎంపీపీ రమణ భవాని ప్రసాదు పలువురు పాల్గొన్నారు.

వినియోగదారులకు చట్టంపై అవగాహన కల్పించాలి

జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : వినియోగదారుల దినోత్సవ వేడుకలతో జిల్లాలోని వినియోగదారులకు మరింత అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ఆకాంక్షించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ నిర్వహణపై వినియోగదారుల హక్కుల కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేడుకలతో గత ఏడాది కంటే వినియోగదారులకు మరింత అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ - కామర్స్ మరియు డిజిటల్ వర్తకం శకంలో వినియోగ దారుల రక్షణలి అనే నినాదాన్ని వినియోగదారుల వద్దకు తీసుకు వెళ్లాలని తెలిపారు. స్వచ్ఛంద వినియోగదారుల సంస్థల సహకారంతో ఈ నెల 18 నుండి 24వ తేదీ వరకు డివిజనల్, మండల స్థాయిలో వారోత్సవాలను నిర్వహించాలని అన్నారు. అలాగే ఇంగ్లీష్, తెలుగు మీడియంలలో ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులతో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతితో పాటు సర్టిఫికేట్లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఏడాది ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్ ను కూడా నిర్వహించడం జరుగుతుందని, ఒక్కో రెవిన్యూ డివిజన్ నుండి ప్రథమ బహుమతి గెలుపొందిన విజేతలకు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో ప్రచారం నిర్వహించేందుకు వినియోగదారుల స్వచ్ఛంద సంస్థలకు బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని, అదేవిధంగా ఈ-కామర్స్ పై కరపత్రాలను పంపిణీ చేయడం ద్వారా మరింత అవగాహన కలుగు తుందని కమిటీ సభ్యులు జాయింట్ కలెక్టరుకు వివరించగా, తగిన చర్యలు చేపట్టాలని డి.ఎస్.ఓను ఆదేశించారు. ఇందులో తూనికలు-కొలతలు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్, ఎల్.పి.జి డీలర్స్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి, ఉద్యానవన, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జి. సూర్యప్రకాశరావు,వివిధ వినియోగదారుల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

2030 నాటికి క్షయ వ్యాధి నిర్మూలనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ధ్యేయం

విశాలాంధ్ర - గంగవరం : 2030 నాటికి క్షయ వ్యాధి నిర్మూలన ప్రపంచ ఆరోగ్య సంస్థ చేయమని ప్రకృతి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ సుబ్బరాజు అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేయవ్యాధి అవగాహన, నిర్మూలన కార్యక్రమాల కరపత్రాలను ఆయన విడుదల చేశారు. సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో క్షేవ్యాధి పై అవగాహన కార్య క్రమాలు ప్రకృతి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తుందని అన్నారు. గ్రామాల్లో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వరిని గుర్తించి పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 510 గ్రామాల్లో అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందన్నారు గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తమ సిబ్బంది కృషి చేస్తున్నా రన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సంస్థకు చెందిన 850 మంది మహిళా కార్యకర్తలు ఈ కార్య క్రమంలో భాగస్వాములై ఉన్నార న్నారు. గ్రామాల్లో ప్రజలతో పాటు మందుల షాపులు, ఆర్ఎంపి వైద్యులకు కూడా క్షయ వ్యాధిపై మరియు లక్షణాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. 145 మంది అనుమా నితులను గుర్తించి పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. యాది గ్రస్తుల సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగు తుందన్నారు. వ్యాధిగ్రస్తులకు 25 రకాల హక్కులు ఉన్నాయన్నారు. నిరంతరం దగ్గు వస్తే పరీక్షల చేయించు కోవాలన్నారు. 2025 నాటికి క్షయ వ్యాధి నివారణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసు కోవడం జరిగిందన్నారు. ఏడాది గ్రామ స్థాయిలో క్షయ వ్యాధి లక్షణాలపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు సర్పం చులతో ఎంఓయు చేసుకొని కార్య క్రమాలను నిర్వహిస్తా మన్నారు. ఈ కార్య క్రమంలో ప్రకృతి స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్లు కే రాంబాబు, వినయ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గణిత క్విజ్ పోటీల్లో గుంటపల్లి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - పాయకరావుపేట : రాష్ట్రస్థాయి గణిత క్విజ్ పోటీల్లో మండలంలోని గుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 5వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గుంటపల్లి విద్యార్థులు జి. శ్రీలేఖ, జి. ధనలక్ష్మి, టీవీవి సత్యనారాయణ మండల, జిల్లా సాయి గణిత క్విజ్ పోటీల్లో మొదటి స్థానం రావడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. శ్రీకాకుళంలో జరిగిన గణిత మహోత్సవాల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో 5వ స్థానాన్ని కైవసం చేసుకొని నగదు, ప్రశంస పత్రం, మెమొంటో గణిత అవధాని లక్కోజి సంజీవరాయ శర్మ దంపతుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామారావు, గణిత ఉపాధ్యాయులు ఎస్.కె. నాగూర్, రాంగోపాల్, వెంకన్న, శ్రీను, చిరంజీవి, శ్యామ్, రత్నకుమారి తదితరులు అభినందించారు.

అవంతి కాలేజీలో వాలీబాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర - మాకవరపాలెం : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ సి. మోహనరావు శని వారం ప్రారంభించారు. 11 కళాశాలల నుంచి 110 క్రీడాకారులు ఎంపిక పోటీలలో పాల్గొన్నారని అయన తెలిపారు. పోటీలలో ఎంపికైన క్రీడా కారులు కర్ణాటకలో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫిసర్ ఏ.రామచంద్రరాజు, ఎంపిక కమిటీ సభ్యులు శ్రీనివాసు, వి.శివ పాల్గొన్నారు.

వైద్య వ్యవస్థలో మార్పులపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - భీమిలి : సంగివలస గ్రామంలో ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాలలో ప్రముఖ శస్త్ర చికిత్సల నిపుణులు మరియు పుస్తక రచయిత ప్రొఫ్. డా. రాజగోపాల్ షెనాయ్ అతిథిగా విచ్చేసి ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డీన్ డా. పి.వి. సుధాకర్ గారు, వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీధర్ రెడ్డి, ప్రొఫెసర్లు, రెసిడెంట్స్ మరియు ఎం.బి.బి.ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో డా.రాజగోపాల్ షెనాయ్ గారు విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకి కావలసిన మెలకువలు, సూచనలు ఇచ్చారు. వైద్య వ్యవస్థలో ఇటీవల జరుగుతున్న మార్పుల గురించి చర్చించారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జయ ప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య పేర్కొన్నారు. మండలంలోని రాజుపేట గ్రామపంచాయతీ శ్రీరామ్ గిరి గ్రామ పంచాయతీలో స్థానిక గ్రామ పంచాయతీల ఉప సర్పంచులు గ్రామ పంచాయితీల కార్యదర్శుల అధ్యక్షతన వికసిక్ భారత్ సంకల్పయాత్ర ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో ఉన్నటువంటి 21843 గ్రామ పంచాయతీ కార్యాలయాలు అందులో భాగంగానే మన మండలంలో ఉన్నటు వంటి 11 పంచాయతీల్లో యొక్క సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరు వేయటంలో అధికారుల ది ప్రధానమైనటు వంటి పాత్ర దీనికి మూడు డిపార్ట్మెంట్ల ద్వార వైద్య వ్యవసాయ రంగం వెలుగు డిపార్ట్మెంట్ ఈ మూడు శాఖల నుండి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేయాలని నరేంద్ర మోడీ దృఢ సంకల్పంతో నిర్ణయం తీసుకోవడం జరిగిందనీ ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల వరకు యావత్తు భారతదేశంలో ఉన్నటువంటి ఎటువంటి ప్రవేటు ఆసుపత్రుల కైనా వెళ్లి ఫ్రీ గా ట్రీట్మెంట్ చేయించుకోవచ్చని నరేంద్ర మోడీ గారు తెలియజేయడం జరిగిందన్నారు. స్వచ్ఛభారత్ ద్వారా ప్రతి ఒక్కరికి మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టడం జల్ జీవన్ మిషన్స్ ద్వారా ఇంటింటికీ నీటి కొళాయిని ఏర్పాటు చేయడం ఉజ్వల గ్యాస్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరు గ్యాస్ సిలిండర్ను అందించడం 24 గంటలు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం గ్రామపంచాయతీల్లో నూటికి 90 రూపాయలు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత అని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు రాంబాబు ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.ప్రసాద్ సోడా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అత్యున్నత ఉద్యోగులతో విశాఖలో అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన(డి.డి.యూ-జి.కె.వై) ద్వారా శిక్షణ పొందిన బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విశాఖలో డిసెంబర్ 21న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్ రెడ్డి అన్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం సీడాప్ సి.ఈ.వో ఎం.కె.వి.శ్రీనివాసులుతో కలసి విశాఖ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చిల్డ్రన్స్ ఏరియాలో నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలలను సాకారం చేయుటకు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ని సద్వినియోగం చేసుకుని ఆయా రంగాల్లో స్థిరపడటం హర్షనీయమన్నారు. అనంతరం సి.ఈ.వో ఎం.కె.వి.శ్రీనివాసులు మాట్లాడుతూ 2019 నుంచి 2024 ఆర్థిక సంవత్సరానికి 31 రంగాల్లో 66,125 మంది శిక్షణ పొందితే 44,749 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారని వెల్లడించారు. అదేవిధంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 17,242 మంది శిక్షణ పొందితే 13,681 మంది 24 రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. విశాఖలో డిసెంబర్ 21న నిర్వహించే కార్యక్రమం విధి విధానాలపై ఆయాజిల్లాల అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడ్యాప్ ఈ.డి.కె.శ్యాం ప్రసాద్, డి.ఆర్.డి.ఎ పి.డి ఎం.ఎస్.శోభారాణి, స్టేట్ మిషన్ మేనేజర్ ఎం. విజయ కుమార్, ఆయా జిల్లాల జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇన్ప్లిమెంటేషన్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ డాట్ సేల్ పేరుతో సోచ్ నూతన ఉత్పత్తులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మును పెన్నడూ లేనంత మెరుగ్గా సోచ్ రెడ్ డాట్ సేల్ తిరిగి వచ్చింది. వివిధ రకాల ఎత్నిక్ వేర్ లుక్‌లను 50 శాతం తగ్గింపుతో అందిస్తోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ రెడ్ డాట్ సేల్ నుండి, చీరలు, సల్వార్ సూట్లు, కుర్తాలు, కుర్తా సెట్‌లు, డ్రెస్ మెటీరియల్‌లు, ట్యూనిక్స్ మరియు కఫ్తాన్‌లతో సహా మీకు ఇష్టమైన అన్ని సోచ్ లుక్‌లను ఎంపిక చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. భారతదేశపు ప్రముఖ ఈవెనింగ్ మరియు అకేషన్ వేర్ బ్రాండ్ అయిన సోచ్, మిలియన్ల కొద్దీ తమ విశ్వసనీయ కస్టమర్‌లకు ఎత్నిక్కి కలెక్షన్ కు సంబంధించి సాటిలేని డీల్‌లను పొందే అవకాశంతో ఈ ద్వై-వార్షిక విక్రయాన్ని ప్రకటించింది. ఇది వివాహానికి చీర అయినా, మీ ఈవెనింగ్ సోయిరీకి స్టైలిష్ సల్వార్ సూట్ అయినా లేదా మీ శీతాకాలపు వార్డ్‌రోబ్‌లో గ్లామర్‌ను నింపేందుకు అధునాతన కుర్తా అయినా, ప్రతి ప్రత్యేక సందర్భం కోసం రూపొందించిన అద్భుతమైన ఎంసెట్‌ల శ్రేణిని ఇక్కడ కనుగొనవచ్చు. ఈ ప్రత్యేక విక్రయం కేవలం షాపింగ్ అనుభవం మాత్రమే కాకుండా విస్తృత శ్రేణిలో 50 శాతం వరకు తగ్గింపును అందిస్తోంది. .

దివ్యాంగులకు చేయూత

విశాలాంధ్ర - అనకాపల్లి టౌన్ : మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోది మరియు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆశీస్సులు తో అనకాపల్లి నియోజకవర్గ పార్లమెంటు, సభ్యురాలు గౌ. భీశెట్టి వెంకట సత్యవతి గారు, భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికార మంత్రి శ్రీ అబ్బాయి నారాయణ స్వామి చేతులు మీదగా కోటీ 60లక్షల విలువైన 2016 ఉపకరణాలు దివ్యంగులకు ఉచిత పంపిణీ జరిగింది. అనకాపల్లి కలెక్టర్ పటానిశెట్టి రవి సుభాష్ ఆదేశాలతో అసిస్టెంట్ డైరెక్టర్ జి.వి.బీ జగదీష్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. ఆర్.డి.ఎ డా. సచిదేవి మరియు సచివాలయం volunteers ద్వారా దివ్యంగులకు గ్రామాలలో పంచాయితీలలో మండలాలలో వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరిపడు పరికరాలు: సిపి చేయిర్స్, బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్, ట్రైసైకిల్, వీల్ చేయర్, హియరింగ్ ఎడ్స్, విజ్యువల్ ఇంపేయర్డ్ యంత్రాలు, క్యాలిపర్స్ మరియు ఆర్టిఫిషియల్ లింబ్స్, క్రచ్ మరియు వాకింగ్ స్టిక్ అందజేసారు. ముఖ్య అతిదులుగా టి.టి.డి చైర్మన్, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు గ్రామీణాభివృద్ధి మరియు పంచాయితీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు, నర్సీపట్నం శాసన సభ్యులు పెట్ల ఉమాశంకర్ గణష్, పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్మన జ. సుభద్ర, విశాఖ మేయర్ హరి వెంకట కుమారి, వైస్.ఆర్ పార్టి జిల్లా అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్ పాల్గొన్నారు. మంత్రి అబ్బాయి నారాయణ స్వామి, పౌష్టిక ఆహారం, గర్భినిస్త్రీ లకు సరియైన టైమ్‌కి మందులు, తల్లికి మంచి సంరక్షణ, డాక్టర్ సలహాలు, టైమ్‌కి ఆహారం, తీసుకోకపోవడం వల్ల శిశువులకు అంగ వైకల్యం వస్తున్నాయి అన్నారు.7 సంవత్సరాల లోపు దివ్యంగు శిశు వులకు కేంద్ర ప్రభుత్వం 20 లక్షలు వరకు వైద్య నిమిత్తం కర్చుచేస్తుంది అన్నారు. ఇటు వంటి కార్యక్రమాలకు మన ప్రదని మంత్రి గారు ప్రోత్సహించి నన్ను పంపించారు, ఇటు వంటి కొర్యక్రమాలను చేయడానికి తపన ఉండాలి. అటువంటి తపన సోదరి గారిగి ఉన్నది అని ప్రసంగించారు. రాష్ట్ర లో మొట్ట మొదటి సారిగా దివ్యంగుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగాలు కోరకు సర్వే నిర్వహించడం జరిగింది. బి వి సత్యవతి గారు ముఖ్య అతిదులకు హృదయ పూర్వక కృతజ్ఞలు తెలిపారు.

23 లక్షలకు పైగా స్టైళ్లలో మింత్రా ఎండ్ ఆఫ్ సేల్-19

విశాలాంధ్ర - విశాఖ సిటీ : భారతదేశంలోని అతిపెద్ద ఫ్యాషన్ షాపింగ్ మహోత్సవాలలో ఒకటైన మింత్రా ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ 19వ ఎడిషన్, వివాహాలు, పార్టీలు మరియు హాలిడే సీజన్‌లో లక్షలాది మంది ఫ్యాషన్-ఫార్వర్డ్ షాపర్‌లను ఆకర్షించేలా దేశంలో ప్రారంభమైంది. ప్రారంభించబడింది. ఇందులో 6000కి పైగా ప్రసిద్ధ అంతర్జాతీయ, దేశీయ మరియు డి2సి బ్రాండ్‌ల నుంచి ఫ్యాషన్, బ్యూటీ మరియు జీవనశైలిలో 23 లక్షలకు పైగా ఉత్పత్తులను కలిగి ఉన్న ఈ ఎడిషన్ అసమానమైన స్థాయిలో ఉన్నతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. వివాహ సీజన్ ప్రారంభం కావడంతో, ప్లాట్‌ఫారమ్ తన వివాహ ఆఫర్‌లను పెంచింది. మసాబా, తరుణ్ తహిలియాని, త్వమేవ్ మరియు తదితర టాప్ డిజైనర్ బ్రాండ్‌ల నుంచి కలలు కనేలాంటి కలెక్షన్‌లు ఉన్నాయి. హల్దీ, సంగీత్, కాక్‌టెయిల్ పార్టీలు మరియు బ్యాచిలొరెట్‌లతో సహా వివిధ సందర్భాలలో టాప్ ఫ్యాషన్ ట్రెండ్‌లు షాపర్ల చిత్రాలను గ్రామ్-విలువైనవిగా చేయడం ఖాయం. మహిళల కోసం ది2 లక్షల స్టైళ్లతో వివాహ సీజన్ ఎంపికలోని కొన్ని ట్రెండ్ స్టైల్స్‌లో ప్రింటెడ్ ఫ్యూజన్ లెహంగాలు, పాస్టెల్ లెహంగాలు, రెడీ టు వేర్ చీరలు, లేయర్డ్ కో-ఆర్డ్‌లు తదితరాలు మింత్రా అండ్ ఆఫ్ ది సెల్‌లో ఉన్నాయి.

ఆప్రోనిక్స్ దేశవ్యాప్తంగా 60 స్టోర్‌లతో యాపిల్ ముందడుగు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆప్రోనిక్స్, భారతదేశ స్థానిక యాపిల్ నిపుణుడు యాపిల్ యొక్క అతి పిన్న వయస్కుడైన మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న భాగస్వామి. భారతదేశంలోని ఈ మోనో బ్రాండ్ భాగస్వామి భారతదేశం అంతటా 60 స్టోర్‌లతో భారతదేశపు అతి పెద్ద యాపిల్ భాగస్వామిగా అవతరించడంలో దాని ముఖ్యమైన మైలురాయిని జరుపు కుంటున్నారు. మరియు దాని రిటైల్ పాదముద్రను వేగవంతమైన విస్తరణతో పెంచుతోంది, ఎఫ్ వై24 చివరి నాటికి దాని స్టోర్ ఉనికిని 100కి రెట్టింపు చేయాలనే లక్ష్యంతో ఉంది. 2011లో బేగంపేట్‌లో ఒకే స్టోర్‌తో ప్రారంభమైన ఆప్రోనిక్స్, యాపిల్‌కు సంబంధించిన ఏదైనా భాగస్వామిగా దేశవ్యాప్తంగా ఎదుగుతోంది, ప్రస్తుతం 20 నగరాల్లో 60 రిటైల్ స్టోర్లు మరియు 16 సర్వీస్ సెంటర్లు ఉన్నాయి. ఈ అతిపెద్ద ఆపిల్ ప్రీమియం వారి మొదటి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌తో, వారు తమ ఇ-వ్యర్థాలను పారవేసేందుకు వినియోగదారులను ప్రోత్సహిస్తూ చెన్నైలో ఇ-వేస్ట్ టవర్‌ను ప్రారంభించారు.

గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పూనావల్లా మార్పు

విశాలాంధ్ర/విశాఖపట్నం : పూనావల్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇప్పుడు గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (జీహెచ్ఎఫ్ఎల్)గా రీబ్రాండ్ చేయబడిరదని గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మనీష్ జైస్వాల్ తెలిపారు. గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ టీపీజీ ఈ సంవత్సరం ప్రారంభంలో పూనావల్ల ఫిన్‌కార్ప్ లిమిటెడ్ నుంచి కంపెనీలో 99.02 శాతం ఈక్విటీ వాటాను కొనుగోలు చేసిందన్నారు. పేరు మార్పు కోసం అవసరమైన అన్ని నియంత్రణ ఆమోదాలు వచ్చాయన్నారు. జీహెచ్ఎఫ్ఎల్ ఆరేళ్లలో 28 శాతం సీఏజీఆర్ వృద్ధి చెందిందన్నారు. నిర్వహణలో ఉన్న ఆస్తులలో (ఏయూఎం) రూ. 7,500 కోట్ల మైలురాయిని సాధించిందన్నారు. దీని కస్టమర్ బేస్ 75,000కి పెరిగిందని, 195 శాఖలతో ఉందన్నారు. దాదాపు 85 శాతం మంది కస్టమర్‌లు మహిళలు (దరఖాస్తుదారులు, సహ-దరఖాస్తుదారులతో) కంపెనీ లింగ సమాన విధానాన్ని అవలంబిస్తుందన్నారు. కంపెనీ నికర విలువ రూ.1,800 కోట్లకు పైగా ఉండటం వల్ల వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, పరపతిని సమర్థవంతంగా నిర్వహించడానికి ఇది హెడ్‌రూమ్‌ను అందిస్తుందని తెలిపారు.

సమగ్ర ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా 'రిలయన్స్ హెల్త్ గ్లోబల్'

విశాలాంధ్ర/విశాఖపట్నం : రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఆర్జీఐసీఎల్) 'రిలయన్స్ హెల్త్ గ్లోబల్' అనే హెల్త్‌కేర్ పాలసీని ప్రారంభించినట్లు రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ సీఈవో రాకేష్ జైన్ తెలిపారు. భారతీయులకు గ్లోబల్ హెల్త్‌కేర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ పాలసీ హెల్త్ అసమానమైన ఫీచర్లను కలిగి ఉందన్నారు. ఆరోగ్య బీమా ఆఫర్ల ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్వచించిందని తెలిపారు. క్యాన్సర్, బైపాస్ సర్జరీ వంటి క్లిష్టమైన అనారోగ్యాలతో సహా విదేశీ చికిత్స కోసం దాని సమగ్ర కవరేజీకి మించి, ఈ పాలసీ దాని అసాధారణమైన దేశీయ కవరేజీకి ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు. అపరిమిత మొత్తం బీమాతో ఇది పాలసీదారులకు అసమానమైన భద్రత, మనశ్శాంతిని అందిస్తూ ఆరోగ్య బీమా నమూనాను పునర్నిర్వచిస్తుందని పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధమైన హాస్పిటలైజేషన్‌తో పాటు ఈ పాలసీ ప్రయాణం, వసతి, ఎండ్-టు-ఎండ్ వీసా, సహాయ సేవలు, లాస్ట్ పాస్‌పోర్ట్ లేదా ఎమర్జెన్సీ క్యాష్ వంటి అత్యవసర పరిస్థితులను కలిగి ఉంటుందన్నారు.

అంగన్వాడీ వర్కర్ల నిరసన దీక్షకు మద్దతు తెలిపిన రాయపురెడ్డి కృష్ణ

విశాలాంధ్ర - వి. మాడుగుల : మాడుగుల మండల కేంద్రంలో అంగ న్వాడి వర్కర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో జరుగుతున్న అంగన్వాడీ నిరసన దీక్షలకు శనివారం మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ మద్దతు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 52 వేల అంగన్వాడీ కేంద్రాలు ఉన్నా యని, వీరు కోరుకునే కనీస వేతనం 26 వేల రూపాయలు సమంజ సమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దిగివచ్చి వేరు కోరుకుంటున్న సమస్యలన్నిటికీ కూడా తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి.కుమార్, సీనియర్ నాయకులు పైల ప్రసాద్ రావు, మాడుగుల మండల జనసేన నాయకులు, అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్, మాడుగుల మండల జన సైనికులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళం ముగింపు విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభ మండలంలో శనివారం నిర్వహించిన సమా వేశంలో డిసెంబర్ 20వ నా జరిగే నారా లోకేష్ ఇవ్వగలం పాదయాత్ర ముగింపు సమావేశానికి పద్మనాభ మండలం నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు అంతా కలిసి సుమారు పదివేల మంది తరిలా రావాలని భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు కోరారు. సుమారు ఎనిమిది వందల ఆటోలు 1000 మోటార్ సైకిల్లు తో యువగలం ముగింపు సభకు తరలి వెళ్లడానికి సన్నాహాలు చేసుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు పరవాడ ముస్తాబు

విశాలాంధ్ర - పరవాడ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఆదివారం పరవాడ మండలంలోకి ప్రవేశించనుంది. ఈ మేరకు పరవాడ ముస్తాబయింది. మధ్యాహ్నం 2 గంటలకు భరిణికం గ్రామంలో ప్రారంభమై పరవాడ మీదుగా ఉక్కు అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకూ సాగుతుంది. టిడిపి నాయకుడు మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి నేతృత్వంలో కార్యకర్తలు, నాయకులు గడచిన మూడు రోజుల నుంచి లోకేష్ నడిచే రహదారులను ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లతో నింపేశారు. పరవాడలో ప్రధాన రహదారులు పసుపు పచ్చదనం పరుచుకుందా అన్న చందంగా మారిపోయాయి. మునుపెన్నడూ లేని విధంగా కార్యకర్తలు యువనేత లోకేష్ పాదయాత్ర సక్సెస్‌కు భారీ సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లలో జనసేన నాయకులు కూడా పాలు పంచుకున్నారు. లోకేష్ పాదయాత్ర మండల కేంద్రమైన పరవాడతో పాటు మహావిశాఖ నగరం పరిధిలోని పలు గ్రామాల గుండా సాగనుంది. దేశపాత్రునిపాలెం, స్టీలుప్లాంట్ సెక్టార్ల గుండా సాగి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి చేరుతుంది. లోకేష్ పాదయాత్రలో పరవాడ మండల ప్రధాన సమస్యలు పరిశ్రమల్లో యువతకు ఉపాధి, ఫార్మాసిటీ, ఎన్టీపిసి తదితర పరిశ్రమల కాలుష్యం, మత్స్యకారులకు ఫార్మాసిటీలో ఉపాధి, పరవాడ చేపల చెరువు రైతుల కష్టాలపై వినతులు అందజేయనున్నారు.

సీఎం సభకు తరలివచ్చే ప్రజలకు సౌకర్యాలు కల్పన

విశాలాంధ్ర - చింతపల్లి : ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లి రాకను సందర్భంగా సీఎం సభకు తరలివచ్చే మారుమూల గిరిజన ప్రజలకు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్, చింతపల్లి డివిజనల్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలు ఇచ్చారు. శనివారం చింతపల్లి పర్యటనకు విచ్చేసిన పాడేరు ప్రాజెక్టు అధికారి అభిషేక్, చింతపల్లి డివిజనల్ అదనపు ఎస్పీ ప్రతాప్ శివకిషత్ సంయుక్తంగా మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సీఎం పర్యటన పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సభకు తరలివచ్చే గిరి గ్రామాల ప్రజలకు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇతర శాఖల ఉన్నతాధికారులతోపాటు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

దొన్నుదొర వ్యాఖ్యలు హాస్యస్పదం : మత్యలింగం

విశాలాంధ్ర - హుకుంపేట : అరుకు అసెంబ్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ దొన్నుదొర వ్యాఖ్యలు హాస్యస్పదం అని స్థానికి జెడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం అన్నారు. శనివారం మండల కేంద్రాంలోని స్థానిక పార్టీ కార్యల యంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటివలయ కాలంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ కోసం దొన్ను దొర తప్పుడు వ్యాఖ్యలు చేశారని చెప్పారు. వైఎ స్ఆర్ సీపీ పార్టీకి తప్పుడు వ్యాఖ్య లు చేస్తే సహించేదిలేదని అన్నారు. తమ పార్టీ వదిలి వైఎస్ఆర్ సీపీ పార్టీలో వస్తే పార్టీ టికేట్తో పాటు కో ట్లు రూపాయలు ఇస్తామని వైఎస్ఆర్‌సిపి పార్టీ అధిష్టానం చెప్పిం ద ని ఇటీవల ఆయన ప్రస్తావించడం ఏమాత్రం సబబుకాదని, గతంలో ఆయన వైఎస్ఆర్ పార్టీలో పని చేస్తు అదేపార్టీ ద్వారా ఈ రోజు ఎదిగి పార్టీకోసం తప్పుడు వ్యాఖ్యలు చేయడం తల్లి పాలు తాగి అదే రొమ్మును తనీ న్నట్లు ఉందని అన్నారు. తప్పుడు వ్యాఖ్య లు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెసీయస్ మండల ఇంచార్జీ కే.రామ కృష్ణా. మార్కేట్ యార్డ్ వైస్ చైర్మెన్ ఎస్ కొండలరావు పార్టీ గౌరవ అధ్యక్షుడు గండేరు చిన్న సత్యం తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర - చింతపల్లి : ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాకను పురస్కరించుకొని ఏర్పాటు చేయవలసిన సమా వేశం కు సంబంధించి ఏర్పాట్లను పాడేరు ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ శనివారం పరిశీ లించారు. ఈనెల 21న ముఖ్యమంత్రి చింతపల్లి పర్యటన ఖరారు కావడంతో అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ క్రమంలో శుక్రవారం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాడేరు శాసన సభ్యురాలు భాగ్యలక్ష్మి తో కలిసి స్థానిక డిగ్రీ కళాశాల మైదానాన్ని ఎకో పల్పింగ్ యూనిట్, కాఫీ క్యూరింగ్ కేంద్రం, సిపిహెచ్ ఆశ్రమ వసతి గృహ పాఠశాల తదితర ప్రదేశాలను పరిశీలించారు. అదే క్రమంలో శనివారం ఐటీడీఏ పీవో అభిషేక్ స్థానిక ఏ ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లలో భాగంగా హెలిపాడ్ స్థల పరిశీలన, స్టేజ్ ఏర్పాటు చేయు స్థలాలను పరిశీలన చేసి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్ ఎం.రాజు, డి ఎల్పిఓపిఎస్ కుమార్, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసిల్దార్ లచ్చపాత్రుడు, ఏటి డబ్ల్యూ ఓ బలిరెడ్డి జయ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాంపురంలో వికసిత భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర - పెందుర్తి : మండలంలోని పినగాడి, రాంపురం గ్రామ పంచాయితీలలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పినగాడి గ్రామ సెక్రెటరీ మల్లికార్జున రావు, రాంపురం గ్రామ సెక్రెటరీ పైడిరాజు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులైన లబ్ధిదారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే వికసిత భారత్ సంకల్పయాత్ర ప్రతినిధులు, అధికారులు గ్రామంలోని లబ్ధిదారులకు కేంద్రం పథకాల ఉపయోగంపై డిపార్ట్మెంట్స్ వారీగా అవగాహన కల్పించారు. తదుపరి 20 నిమిషాలు పాటు డిజిటల్ స్క్రీన్ ద్వారా నరేంద్ర మోడీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పారి అధ్యక్షులు కాళ్ల జగన్మోహన్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు సన్యాసిరావు, జీఎస్ అచ్చం నాయుడు, విస్తారక్ అప్పారావు, ఇతర కార్యకర్తలు అంగన్వాడీ వర్కర్లు ఆశా వర్కర్లు హెల్త్ స్టాఫ్, సచివాలయం స్టాఫ్, హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ సభ్యులు సత్యారావు, రాంపురం హెడ్మాస్టర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

జీతాలు ఇవ్వండి మహాప్రభో

విశాలాంధ్ర - ఆనందపురం : సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం నుండి విధులను బహిష్కరిస్తూ, పెన్ డౌన్ కార్యక్రమం నిర్వ హించారు. ఆనందపురం మండలంలో 22 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులుగా సేవలు అంది స్తున్నారు. వీరికి నాలుగు నెలల నుండి వేతనాలు అందించలేదని వారు పేర్కొన్నారు. రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు రెగ్యులరైజేషన్, వేతనాల పెంపు, తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబర్ 16 నుండి 20 వరకు పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అనంతరం డిసెంబర్ 20 నుండి సమ్మెలోకి వెళుతున్నామన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గంగరాజుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు శివాజీ, పాలవలస వెంకట్రావు, పద్మ, కృష్ణ, బి.శంకర్ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ పతిష్ఠను దిగజారిస్తే సహించేది లేదు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : ఉక్కునగరం ఎఐటియుసి కార్యాలయంలో విశాఖ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం యూనియన్ అధ్యక్షుడు కేఎస్ రావు అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సమావేశంలో గుర్తుంపు సంఘ ప్రదాన కార్యదర్శి డి.ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు యాజమాన్యం ఒంటెద్దు పోకడలతో పూర్తిస్థాయి ఉత్పత్తి చేయకుండా బి.ఎస్- 3ని ప్రారంభించకుండా మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు అన్న చందంగా కర్మాగారానికి నష్టం తెచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తన కార్యకలాపాలు సాగిస్తు న్నదని తెలిపారు. సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లా డుతూ గతంలోనే జరుగుతున్న అవకతకులపై సిబిఐకి కంప్లైంట్ ఇచ్చామని అలాగే ఇప్పుడు కూడా ఈ వీటన్నిటి మీద కూడా పార్టీ పరంగా మా యూనియన్ పరంగా మేము సిబిఐ విచారణ కోరుతూ స్థానిక వార్డు కార్పొరేటర్ గంగారం గారు చేత లెటర్ పెట్టిస్తున్నామని ఎటువంటి అవకతవకలు జరిగినా చూస్తూ ఊరుకోబోమని కంపెనీని పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేయించడానికి మా వంతు సహకారం మేము అందిస్తామని మాట్లాడారు. ఐఎన్ టియుసి అధ్యక్షులు నీరుకొండ రామచంద్ర మాట్లాడుతూ వస్తు కొనుగోలు విషయంలో బొగ్గు గాని కొన్ని రకాల మెటీరియల్స్ కొంటున్నప్పుడు గతంలోనే మేము హెచ్చరించామని సరైన క్వాలిటీ లేక ప్లాంట్ దెబ్బతింటుందని చెప్పామని కనుక దీనిని ఏకీభవిస్తూ గట్టి విచారణకు ప్రభుత్వం ఆదేశించాలని స్థానిక యాజమాన్యం చేస్తున్న అవకతవకల మీద సిబిఐ కూడా కంప్లైంట్ ఇవ్వడానికి వెనుకాడ బోమని చెప్పారు. హెచ్ ఎంఎస్ నాయకుడు గణపతి రెడ్డి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో వీటన్నింటి పై విచారణ జరిపించడానికి సత్వరమే యాక్షన్ లోకి వెళ్లాలని చెప్పి అలాగే కొమ్మినేని శ్రీనివాసరావు, వై.మస్తానప్ప, వరసాల శ్రీనివాసరావు, కారణం సత్యారావు మరియు హాజరైన సభ్యులు అందరూ కూడా ఒకే అభిప్రాయాన్ని వెలిబుచ్చగా దీనిపై స్థానికంగా ఒక లెటర్ యాజమాన్యానికి ఇవ్వాలని పూర్తిస్థాయిలో ఈ కంపెనీని నడిపించాలని చెప్పి డిమాండ్ చేశారు. వేతన సవరణ ఏదైతే ఉందో సెయిల్ మాదిరి వైజాగ్ స్టీల్ లో కూడా తక్షణమే అమలు చేయాలని అనేక అంశాలతో ముసాయిదా తీర్మానం ఆమోదించడం జరిగింది. దీని ప్రకారం ఈ నెల రోజుల్లోపు చేయబోయే కార్యక్రమాలు అన్నీ కూడా విశిదీకరిస్తూ ప్రణాళిక తయారు చేసి దాని ప్రకారం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కార్మికుసంఘా ప్రతినిదలు పాల్గోన్నారు.